Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 152 | హైదరాబాద్ | శుక్రవారం 6 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## రాజదర్బారులో అయోధ్య రాముడు

**మొదటి అంతస్తులో వేడుకగా ప్రతిష్ఠాపన మహోత్సవం**

ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

అయోధ్య రామాలయంలో గురువారం రెండోవిడత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కనులపండువగా జరిగింది. మొదటి అంతస్తులో నిర్మించిన రాజదర్బారులో సీతా సమేతంగా రాజు హోదాలో అయోధ్య రాముడు కొలువుదీరాడు. అలాగే రామ జన్మభూమి సముదాయ ఆవరణలో నిర్మించిన ఎనిమిది కొత్త ఆలయాల్లోనూ విగ్రహాల ప్రతిష్ఠను పూర్తిచేశారు. గతేడాది జనవరి 22న ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగిన బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ తర్వాత అయోధ్యలో ఇది రెండో ప్రధాన ఘట్టం. హిందూ - మిగతా 2వ పేజీలో

# ఉద్యోగులకు 2 డీఏలు

**వెంటనే ఒకటి.. ఆర్నెల్ల తర్వాత మరొకటి**

- నెలకు రూ. 700 కోట్ల చొప్పున బకాయిల చెల్లింపు
- ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలు
- సీఎస్ ఛైర్మన్‌గా ప్రత్యేక ట్రస్ట్
- మహిళా సంఘాల సభ్యులు మృతిచెందితే రూ. 10 లక్షలు
- హ్యామ్ విధానంలో రోడ్లకు పచ్చజెండా
- మెట్రో రెండోదశ విస్తరణకు ఆమోదం
- మంత్రిమండలి భేటీలో కీలక నిర్ణయాలు



ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంత్రిమండలి శుభవార్త చెప్పింది. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో రెండింటిని చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేయడానికి నిర్ణయంతీసుకుంది. ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. స్వయం సహాయక బృందాల్లోని సభ్యులు చనిపోతే.. వారి కుటుంబాలకు నేరుగా ప్రభుత్వమే రూ.10 లక్షలు చెల్లించాలని నిర్ణయించింది. కొత్తగా 86.1 కి.మీ. మేర మూడు మార్గాల్లో మెట్రో నిర్మాణాన్ని రూ.19,579 కోట్లతో చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సుమారు ఐదున్నర గంటల పాటు క్యాబినెట్ సమావేశం జరిగింది. స్వల్ప అస్వస్థత కారణంగా అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఈ సమావేశానికి హాజరు కాలేదు. మిగిలిన మంత్రులందరూ పాల్గొన్నారు. ఇందులో తీసుకున్న నిర్ణయాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. త్వరలో మరోసారి మంత్రివర్గం సమావేశమవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. క్యాబినెట్‌లో మొత్తం 70కి పైగా అంశాలపై చర్చించారు.

"మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగులకు అనుకూలంగా సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నాం. ఉద్యోగులను సొంత బిడ్డలుగా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సీఎంకు, మంత్రిమండలికి ధన్యవాదాలు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి అందులోని అంశాలకు ఆమోదం తెలిపాం. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కష్టపడుతున్న ఉద్యోగుల యోగక్షేమాల కోసం, అవసరాలు తీర్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. డీఏ కోసం ఉద్యోగ సంఘాలు ఎదురుచూస్తున్నాయి. ఉద్యోగుల డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తన నివేదికను సమర్పించింది. ఉద్యోగులు - మిగతా 2వ పేజీలో



## ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం అత్యంత విషమం

**ఇంట్లో గుండెపోటు.. ఏఐజీకి తరలింపు**

- సీపీఆర్ చేయడంతో తిరిగి పనిచేసిన గుండె.. వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు, భారాస నేత మాగంటి గోపీనాథ్(62) ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. ఆయనకు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. గురువారం సాయంత్రం ఇంట్లో ఆయనకు గుండె పోటు వచ్చినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు 4.35 గంటలకు ఏఐజీకి తరలించారు. కార్డియాక్ అరెస్టుకు గురైనట్లు వైద్యులు తెలిపారు. సీపీఆర్ చేయడంతో తిరిగి గుండె కొట్టుకోవడం, నాడి, బీపీ సాధారణ స్థితికి రావడంతో... ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. 48 గంటల తర్వాత ఆయన ఆరోగ్యంపై - మిగతా 2వ పేజీలో



## మహిళా, శిశు సంక్షేమానికి నిపుణుల కమిటీ

**బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తే సంఘ బహిష్కరణ**

**మేధోమథనం సదస్సులో మంత్రి సీతక్క**

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో మహిళా శిశుసంక్షేమం కోసం నిపుణులతో సలహా కమిటీని ఏర్పాటు చేస్తామని శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఎవరైనా బాలికలపై దాడులకు పాల్పడినా, అసభ్యంగా ప్రవర్తించినా కఠిన శిక్షలు విధిస్తామని, సంఘ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహకమిటీలు ఏర్పాటు చేస్తామని, ఇవి స్వీయ రక్షణ బృందాలుగా పనిచేస్తాయని వివరించారు. జిల్లా సంక్షేమాధికారులు, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో హైదరాబాద్‌లో నిర్వహించిన - మిగతా 2వ పేజీలో

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సుధాకర్ మృతి**



ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి

మావోయిస్టులకు కోలుకోలేని మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియాలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ (సీసీ) సభ్యుడు తెంటు లక్ష్మీనర్సింహాచలం(65) ఎలియాస్ గౌతమ్ ఎలియాస్ సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు. గత నెల 21న బీజాపూర్-సుక్మా జిల్లాల సరిహద్దు అబూజ్‌మడ్‌లో జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. సుధాకర్ మృతిచెందిన తాజా ఎదురుకాల్పుల ఘటనను బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ధ్రువీకరించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాలకు పక్కా సమాచారం అందింది. కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ ఎలియాస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్, దండకారణ్యం - మిగతా 2వ పేజీలో



## నాణ్యమైన మూల విత్తనాల పంపిణీ పూర్తి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

అభ్యుదయ రైతులకు ఈ నెల 2న ప్రారంభమైన నాణ్యమైన మూల విత్తనాల పంపిణీ ప్రక్రియ గురువారంతో ముగిసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన 35,000 మందికి 2,500 క్వింటాళ్ల నాణ్యమైన మూల విత్తనాలను పంపిణీ చేశామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరి 20,000 కిట్లు, జొన్న 1,522, కంది 4,568, పెసర 8,910 విత్తన కిట్లను అందజేశామని వివరించారు. ఈ విత్తనాలను అందుకున్న రైతులు వచ్చిన దిగుబడిని - మిగతా 2వ పేజీలో



## మమ్మల్ని గెలిపించిన వారికి న్యాయం చేయండి

**నియోజకవర్గాల అభివృద్ధికి నిధులివ్వాలి**

- మీనాక్షి నటరాజన్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వినతి
- ఎంపీ మల్లు రవిపై కార్యకర్తలు... ఎమ్మెల్యే మేఘారెడ్డిపై చిన్నారెడ్డి ఫిర్యాదులు

తమ గెలుపు కోసం కష్టపడ్డ వారికి కాంట్రాక్టులు.. పార్టీ, ప్రభుత్వ పదవులు ఇస్తే బాగుంటుందని పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ముందు వెల్లడించినట్లు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన గురువారం గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షా సమావేశాలు విడివిడిగా జరిగాయి.

2



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు ఈటల

**క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్న జస్టిస్ పీసీ ఘోష్**

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో అవకతవకలపై న్యాయ విచారణ కొనసాగిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట శుక్రవారం భాజపా ఎంపీ ఈటల రాజేందర్ హాజరు కానున్నారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఉన్న కమిషన్... ఉదయం హాజరుకావాలని సమన్లు పంపింది. బ్యారేజీల నిర్మాణ సమయంలో అప్పటి భారాస ప్రభుత్వంలో ఈటల ఆర్థిక మంత్రిగా పనిచేశారు. బ్యారేజీల నిర్మాణాలకు నిధుల విడుదల, మంత్రి మండలి తీర్మానాలపై కమిషన్ ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు జరిగిన విచారణలో ప్రస్తుత, - మిగతా 2వ పేజీలో

# ఉద్యోగులకు 2 డీఏలు

(మొదటి పేజీ తరువాయి)



ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించింది. మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించింది. ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక భారాన్ని లెక్కలు కట్టి ప్రస్తుతానికి రెండు డీఏలు చెల్లించాలని నిర్ణయించాం. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏల్లో ఒక డీఏను వెంటనే చెల్లిస్తాం. అప్పటి నుంచి బకాయి ఉన్న ఎరియర్స్‌ను 28 వాయిదాల్లో ఇస్తాం. మరో డీఏను ఆర్నెల్ల తర్వాత చెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం వారు నెలకు రూ.500 చొప్పున చందా చెల్లిస్తే.. దానికి సమాన వాటాను ప్రభుత్వం చెల్లించి.. ఆ మొత్తంతో ఆరోగ్య ట్రస్టును ఏర్పాటు చేస్తాం. ఈ ట్రస్ట్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా అధికారులు, ఉద్యోగులు సభ్యులుగా ఉంటారు. ఆరోగ్యపరమైన సమస్యలను ఈ ట్రస్టు ద్వారా పరిష్కరించే వెసులుబాటు కల్పిస్తాం.

### ప్రాధాన్యక్రమంలో బకాయిల చెల్లింపు

ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల బకాయిలు గత ప్రభుత్వం నుంచి మాకు వారసత్వంగా వచ్చాయి. ఈ బిల్లులను ప్రాధాన్యక్రమంలో ప్రతి నెలా రూ.700 కోట్లకు తగ్గకుండా చెల్లిస్తాం. సచివాలయంలో ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల కోటా 12.5 శాతానికి, ఉద్యోగుల మెడికల్ ఇన్‌వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇక నుంచి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి తీసుకోకూడదన్న ప్రతిపాదనకు మంత్రిమండలి అంగీకరించింది. గ్రామపంచాయతీల గ్రేడింగ్ ప్రకారం కార్యదర్శులకు గ్రేడింగ్ ఇవ్వనున్నాం. డీపీసీ రెగ్యులర్‌గా నిర్వహించి, పదోన్నతులు వచ్చేలా నిర్ణయాలు చేశాం. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను వెనక్కు తీసుకురావడంతో పాటు కారుణ్య నియామకాలన్నీ వేగంగా పూర్తిచేస్తాం. కొత్తగా నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు మంత్రి మండలి నిర్ణయించింది. అంగన్‌వాడీలకు పదవీ విరమణ ప్రయోజనాలు పెంచేందుకు సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. వారి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను రూ.2 లక్షలకు పెంచాలని తీర్మానించింది. ఉద్యోగుల అద్దె వాహనాల బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు అద్దె పెంచే విషయమై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. జాయింట్ స్టేట్ కౌన్సిల్, అసోసియేషన్లను గుర్తించడానికి ప్రభుత్వం అంగీకరించింది. జీవో 317లో ఇంకా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయించింది.

### బీమా కింద రూ.38.5 కోట్లకు ఆమోదం

భద్రాద్రి కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు పెట్టేందుకు మంత్రి మండలి తీర్మానం చేసింది. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే, వారికి రూ.10 లక్షల బీమా ఇచ్చే కార్యక్రమం ఉండేది. ఇకపై ఇన్సూరెన్స్ ద్వారా కాకుండా.. వారికి ప్రభుత్వమే నేరుగా రూ.10 లక్షలు చెల్లించాలని నిర్ణయించాం. గత ఏడాది 385 మంది చనిపోయారు. వారికి రూ.38.5 కోట్ల నిధులు చెల్లించేందుకు మంత్రిమండలి ఆమోదించింది. ఈ విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. గతంలో పాలకులు వారి ఫాంహౌస్‌లకు అనుకూలంగా రోడ్లు వేసుకున్నారు. మా ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్డు, గ్రామాల నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్లు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు నిర్మించనున్నాం. ఆర్ అండ్ బీ కింద 5,190 కి.మీ, పంచాయతీరాజ్ కింద 7,947 కి.మీ రోడ్లు మొదటి విడతలో హ్యామ్ విధానంలో నిర్మిస్తాం. ఈ రోడ్లు రెండున్నరేళ్లలో నిర్మించి, 15 ఏళ్ల పాటు ఒకే ఏజెన్సీ నిర్వహణ చేపట్టేలా నిర్ణయం తీసుకున్నాం. రాజధానిని గ్రీన్ సిటీగా మార్చేందుకు మెట్రో రైలు మార్గాల విస్తరణ చేయనున్నాం. కారిడార్–1 కింద ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి 39.6 కి.మీ., కారిడార్–2 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి మేడ్చల్‌కు 24.5 కి.మీ, కారిడార్–3 కింద జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేటకు 22 కి.మీ. కలిపి మొత్తం రూ.19,579 కోట్లతో 86.1 కి.మీ మార్గానికి ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టేలా ప్రతిపాదన పంపించాలని నిర్ణయించాం. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్‌లు కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తీసుకోవాలి. రాష్ట్రంలో సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. సన్నాల బోనస్‌ను కొనసాగించాలని తీర్మానించింది. సన్న వడ్ల బిల్లులు గ్రీన్‌ఛానెల్ ద్వారా చెల్లించనున్నాం. ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి 12 ఎకరాలు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది" అని మంత్రులు వివరించారు.

## నాణ్యమైన మూల విత్తనాల పంపిణీ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)



గ్రామంలోని ఇతర రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్‌యార్డులో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి రైతు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ సంచాలకుడు గోపి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య శాఖ, బ్యాంకులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, అంకురాలు తదితరాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు ఈటల

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఈఎన్సీలు, సీఈలు, ఐఏఎస్ అధికారులు ఆర్థిక సంబంధమైన పలు అంశాలపై వాంగ్మూలాలు ఇచ్చారు. వారు పేర్కొన్న అంశాల ఆధారంగా ఆర్థిక సంబంధమైన లోపాలు, నిబంధనల ఉల్లంఘనలు ఏవైనా చోటు చేసుకున్నాయా, నాడు జరిగిన నిర్ణయాలు ఏమిటి అనే విషయాలపై ఈటలను కమిషన్ ప్రశ్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి మండలి ఆమోదం లేకుండానే పలు నిర్ణయాలు తీసుకున్నారని, కొన్ని దస్త్రాలు మంత్రి మండలి ఎదుటకు రాలేదని పలువురు ఇప్పటికే కమిషన్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. కాగ్ కూడా ప్రాజెక్టు నిర్మాణ ఖర్చుతో పోల్చితే ఒనగూరే ప్రయోజనంతోపాటు పలు ఆర్థిక సంబంధమైన లోపాలను తన నివేదికలో ఎత్తిచూపింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు హాజరవుతున్న నేపథ్యంలో బీఆర్కే భవన్ వద్ద పోలీసులు భద్రతా పరమైన ఏర్పాట్లపై దృష్టిసారించారు. బ్యారేజీలపై విచారణకు శుక్రవారం ఈటల రాజేందర్, 9న భారాస మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, 11న మాజీ సీఎం, భారాస అధ్యక్షుడు కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ క్రమంలో భద్రత చర్యలకు సంబంధించి నీటిపారుదలశాఖ, కమిషన్ వర్గాలు నగర పోలీసు అధికారులకు లేఖ రాసినట్లు తెలిసింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావుతో పాటు మరికొందరు మావోయిస్టు నాయకులు ఉన్నారనే సమాచారంతో ఆ ప్రాంతానికి డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు), ఎస్‌టీఎఫ్(స్పెషల్ టాస్క్ ఫోర్స్), కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్)కు చెందిన సంయుక్త బలగాలను పంపారు. ఈ బలగాలను చూసిన మావోయిస్టులు కాల్పులు జరపగా ప్రతిగా ఎదురుకాల్పులు జరిగినట్లు ఐజీ తెలిపారు. సంఘటనా ప్రాంతంలో అడపాదడపా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో భద్రతాబలగాలు పెద్ద విజయం సాధించే అవకాశం ఉందని ఐజీ సూచనప్రాయంగా వెల్లడించారు.

ఘటనా ప్రాంతం నుంచి మావోయిస్టు మృతదేహాన్ని, ఆటోమేటిక్ ఆయుధాలు, భారీగా పేలుడు పదార్థాలు, సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సుధాకర్‌పై రూ.కోటి రివార్డు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, నక్సల్స్ ఆపరేషన్ ఏడీజీ వివేకానంద సిన్హా, డీఐజీ కమలోచన్ కశ్యప్, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్, ఏఎస్పీ మయాంక్ గుర్జార్ ఎదురుకాల్పుల గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

సుధాకర్ పాతికేళ్ల వయసులో సాయుధ పోరాట బాట పట్టి దాదాపు 40 సంవత్సరాలుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. విజయవాడలో ఆయుర్వేద విద్యను అభ్యసిస్తున్న సమయంలో నాటి పీపుల్స్ వార్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన సుధాకర్.. 1985–86 ప్రాంతంలో ఆ పార్టీలో చేరి క్రమంగా కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం ఆ హోదాలో దండకారణ్య ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ మావోయిస్టు పార్టీ టెక్‌టీమ్ (సాంకేతిక బృందం), రీజినల్ పొలిటికల్ స్కూల్‌కు (ఆర్ఈపీవోఎస్) ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. మావోయిస్టు పార్టీకి మేధోపరమైన, సాంకేతిక సేవలు అందించడంలో పేరొందారు. పోలీసులపై దాడులు, బాంబు పేలుళ్లు సహా సుధాకర్‌పై ఏపీలోని పలు పోలీసుస్టేషన్ల పరిధిలో కేసులున్నాయి.

సుధాకర్ తండ్రి రామకృష్ణనాయుడి స్వస్థలం విజయనగరం జిల్లా. ఆయన ప్రస్తుత ఏలూరు జిల్లాలోని చింతలపూడి మండలం ప్రగడవరానికి వలస వచ్చి అక్కడే స్థిరపడ్డారు. సుధాకర్ చిన్నతనమంతా ప్రగడవరంలోనే



గడిచింది. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకూ, ఏలూరులోని సీఆర్ రెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన సుధాకర్.. ఆ తర్వాత విజయవాడలో ఆయుర్వేద విద్యలో చేరారు. దాన్ని మధ్యలో విడిచిపెట్టి పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు. 2001 నాటికి ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి స్థాయికి చేరుకున్నారు. ఆ సమయంలోనే ఏవోబీ ప్రాంతంలో అనేక దాడులు నిర్వహించారు. వాటికి సంబంధించి సీలేరు, మక్కువ, ఎల్విన్‌పేట, అన్నవరం తదితర పోలీసుస్టేషన్ల పరిధిలో ఆయనపై అనేక కేసులున్నాయి. సుధాకర్ భార్య కాకర్ల గురు స్మృతి ఎలియాస్ సమత కూడా మావోయిస్టు పార్టీ కీలక నాయకురాలే. ఆమె ప్రస్తుతం దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. ఏవోబీలో పనిచేసిన తర్వాత.. సుధాకర్ ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లిపోయారు. 2007 నుంచి అక్కడ మాడ్ ఏరియాలో ఉంటూ కార్యకలాపాలు నిర్వహించారు. రీజినల్ పొలిటికల్ స్కూల్‌కు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. తెలుగు, హిందీ, గోండి భాషల్లో ఆయన మాట్లాడగలరు. ఆయన 2005లో మన్యంలో పోలీసులకు చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్నారు.

1983లో సుధాకర్ తండ్రి అనారోగ్యం పాలై చెన్నైలో చికిత్స పొందారు. ఆయన కోలుకుని ఇంటికి వచ్చిన తర్వాత తండ్రిని చూసేందుకు సుధాకర్ ఊరొచ్చారని కుటుంబీకులు తెలిపారు. అప్పుడు తప్ప మళ్లీ ఎప్పుడూ రాలేదని చెప్పారు. సుధాకర్ తండ్రి 1983లో, తల్లి ఐదారేళ్ల క్రితం కన్నుమూశారని, ఆ సందర్భాల్లోనూ ఇంటికి రాలేదన్నారు. సుధాకర్ సోదరుడు వారి స్వగ్రామం సత్యవోలులో ఉన్నారు.

### శాంతి చర్చల్లో పీపుల్స్ వార్ ప్రతినిధిగా...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబరులో జరిపిన శాంతి చర్చల్లో పీపుల్స్ వార్ గ్రూపు తరఫున ప్రతినిధులుగా అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి హోదాలో రామకృష్ణ ఎలియాస్ ఆర్కే, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో గణేష్‌తో పాటు..ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న సుధాకర్ పాల్గొన్నారు. ఈ శాంతి చర్చల ఎజెండా తయారు చేయడంలో సుధాకర్‌ది కీలక పాత్ర.

### నాలుగున్నర దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో..

నాలుగున్నర దశాబ్దాల విప్లవోద్యమ చరిత్ర కలిగిన మావోయిస్టు(పూర్వ పీపుల్స్‌వార్) పార్టీ కేంద్ర కమిటీలో ఆంధ్రప్రదేశ్ తొలిసారిగా ప్రాతినిధ్యం కోల్పోయింది. ఆ పార్టీలో మొదటి నుంచీ తెలుగు రాష్ట్రాల నేతల ఆధిపత్యం కొనసాగింది. ఇటీవల పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్ అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో కీలకమైన పొలిట్‌బ్యూరోలో ఏపీ నేతలు లేకుండా పోయారు. కేంద్రకమిటీలో ఏకైక నేతగా సుధాకర్ మిగిలారు. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్ కూడా మృతి చెందడంతో కేంద్ర కమిటీలోనూ ఏపీకి ప్రాతినిధ్యం లేకుండాపోయింది. 1980లో పీపుల్స్‌వార్ ఏర్పాటైన సమయంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న కొండపల్లి సీతారామయ్య ఎలియాస్ కేఎస్ ఆంధ్రప్రదేశ్ నుంచే ప్రాతినిధ్యం వహించారు. ఆయనది కృష్ణా జిల్లా. అప్పట్లో పార్టీ అగ్రనేతలు బస్వరాజ్, చెరుకూరి రాజ్‌కుమార్ ఎలియాస్ ఆజాద్, అక్కిరాజు హరగోపాల్ ఎలియాస్ ఆర్కే, చలపతి కేంద్రకమిటీలో ఉండేవారు. పీపుల్స్‌వార్ 2004 సెప్టెంబరు 21న మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియాతో కలిసి సీపీఐ–మావోయిస్టు పార్టీగా అవతరించిన తర్వాత ఆజాద్ 2010 జులైలో ఆదిలాబాద్ జిల్లా జోగాపూర్ అడవుల్లో, చలపతి ఈ ఏడాది జనవరిలో ఛత్తీస్‌గఢ్ కుల్హరిఘాట్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మృతి చెందారు. ఆర్కే 2021లో ఛత్తీస్‌గఢ్‌లో అనారోగ్యంతో మరణించారు.



## మహిళా, శిశు సంక్షేమానికి నిపుణుల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల మేధోమథనం సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మూడు నెలలకోసారి జిల్లాల్లో ఈ తరహాలో సమావేశాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీలైనన్ని 'ఊయల' కేంద్రాలు: "మహిళల భద్రత కోసం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తాం. అసహాయ పరిస్థితుల్లోని చిన్నారులను సంరక్షించేందుకు ఊయల విధానాన్ని మరింత విస్తృతం చేస్తాం. అప్పుడే జన్మించిన చిన్నారుల్ని కొందరు చెత్త కుప్పల్లో వదిలేస్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. దీన్ని నివారించేందుకు వీలైనన్ని ఊయల కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. వాటిల్లో చిన్నారులను వదిలిపెడితే ప్రభుత్వమే వారి పెంపకం, బాగోగుల బాధ్యత తీసుకుంటుంది. బాల్య వివాహాల నిరోధక చట్టం నిబంధనలు త్వరలో అమల్లోకి తీసుకువస్తాం. ఈ ఏడాది వెయ్యి అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మిస్తాం" అని మంత్రి తెలిపారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, బాలల హక్కుల కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజదర్బారులో అయోధ్య రాముడు

(మొదటి పేజీ తరువాయి)

పంచాంగం ప్రకారం అత్యంత విశిష్టమైన అభిజిత్ ముహూర్తంలో ఈ క్రతువును నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు యజ్ఞ మండపంలో పూజలతో ప్రతిష్ఠాపన మహోత్సవం మొదలైంది. తొమ్మిదింటికి యజ్ఞం.. ఆ తర్వాత అన్నిచోట్లా ఒకేసారి విగ్రహాల ప్రతిష్ఠ క్రతువును ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటుచేసిన భారీ తెరలపై ఈ దృశ్యాలు సాక్షాత్కరించాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు వాటిని తిలకించారు. 'రామ దర్బారు' ప్రతిష్ఠతో అయోధ్య మరోసారి అందరం గర్వించదగ్గ, చరిత్రాత్మక క్షణాలకు సాక్షిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. రామభక్తుల్లో ఇది ఆనందం నింపుతుందని 'ఎక్స్'లో ప్రధాని పోస్టు పెట్టారు. రామ దర్బారుతోపాటు ఈశాన్యంలో శేషావతారం, శివుడి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆగ్నేయంలో వినాయకుడు, దక్షిణాన హనుమంతుడు, నైరుతిలో సూర్య భగవానుడు, వాయవ్యంలో భగవతీ దేవి, ఉత్తరాన అన్నపూర్ణా దేవి విగ్రహాలు కొలువు దీరాయి. ఈ పూజా కార్యక్రమాల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.

## మమ్మల్ని గెలిపించిన వారికి న్యాయం చేయండి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

మంత్రి జూపల్లి కృష్ణారావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఆయా స్థానాల పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. అధికారులు మాట వినడంలేదు: "స్థానిక ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మా ఫోన్లు కూడా ఎత్తడం లేదు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వాలి. మంత్రుల నియోజకవర్గాలకు ఎన్ని నిధులు వెళుతున్నాయో పీసీసీ అధ్యక్షుడు పరిశీలించాలి. మా గెలుపు కోసం కష్టపడ్డవారికి ఎలాంటి పదవులు రాక నిరాశలో ఉన్నారు. బీసీ కులగణన చేశాం. అందుకు తగ్గట్టు పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించాలి' అని పలువురు ఎమ్మెల్యేలు కోరినట్లు తెలిసింది. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిపై అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. స్థానిక భారాస ఎమ్మెల్యేను ఆయన తన వెంట తిప్పుకొంటున్నారని, కాంగ్రెస్ నాయకుల ఇళ్లకు తీసుకెళ్లి సత్కారాలు చేయిస్తూ పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పలు సంఘటనలను ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు.

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అదే నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి ఫిర్యాదు చేశారు. సీనియర్ అయిన తనకు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం ఇవ్వడం లేదని, ప్రొటోకాల్ పాటించడం లేదని చెప్పారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. "పార్టీ ఎమ్మెల్యేలు ఈ 17 నెలల పాలనలో తమ పనితీరును బేరీజు వేసుకోవాలి. పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల ఏర్పాటులో ఆలస్యంతో కార్యకర్తలు నైరాశ్యంలో ఉన్న మాట వాస్తవం. త్వరలోనే అర్హతల ప్రకారం పదవులు ప్రకటిస్తాం' అని తెలిపారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంపై శుక్రవారం సాయంత్రం 4.30కు సమీక్షా సమావేశం జరగనుంది.

## మాగంటి ఆరోగ్యం అత్యంత విషమం

(మొదటి పేజీ తరువాయి)



బులెటిన్ విడుదల చేసే అవకాశం ఉంది. కొన్నాళ్లుగా ఆయన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. మూడు నెలల క్రితం కూడా ఏఐజీలో చేరారు. అప్పట్లో డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. మాగంటికి గుండెపోటు వచ్చిన సమాచారం తెలుసుకున్న భారాస నేతలు హరీశ్‌రావు, నామా నాగేశ్వరరావు, కేపీ వివేకానందగౌడ్, మాధవరం కృష్ణారావు, దాసోజు శ్రవణ్, పార్టీ కార్యకర్తలు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం హరీశ్‌రావు ఇతర నేతలు మీడియాతో మాట్లాడారు. మాగంటి కోలుకుంటున్నారని చెప్పారు. మీడియాలో తప్పుడు వార్తలు ప్రసారం చేయవద్దని కోరారు.

### కేటీఆర్ ఆరా...

విదేశీ పర్యటనలో ఉన్న భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్... మాగంటి ఆరోగ్యంపై ఆరా తీశారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులతో, ఏఐజీ ఆస్పత్రి వైద్య బృందంతో ఫోన్‌లో మాట్లాడారు. అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడే అవకాశం ఉందని వైద్యులు కేటీఆర్‌కు వివరించారు. ఈ ఘటన నేపథ్యంలో అమెరికా పర్యటన కుదించుకొని కేటీఆర్ హైదరాబాద్ బయలుదేరుతున్నట్లు తెలిసింది.

# మూడు నెలలలోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

- ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నిర్మాణాలకు ఇసుక ఉచితం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అర్హత గల వారికే ఇండ్లు మంజూరు చేసిన కలెక్టర్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల, స్టాపర్ జూన్ -05**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు మూడు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన సిరిసిల్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు విచ్చేయగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వీరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల తో ఫోటో తీయించి, అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎవరి పైరవీ అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తమకు ఇండ్లు మంజూరు చేయించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా గ్రామాల లబ్ధిదారులు కృత్జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి వైన్స్ వద్ద ఓ వ్యక్తి అనుమానా స్పదంగా మృతి

- గొంతులో ఆహారం ఇరుక్కోవడం వల్లనే మృతి చెందాడు : వైద్యులు



**ప్రజా తీర్పు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి వైన్స్ వద్ద బుధవారం రాత్రి ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. గొల్లపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన అందే చిన్న బాల ఎల్లయ్య (55) అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ భార్య కొడుకును పోషించేవాడు. బుధవారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో గొల్లపల్లి గ్రామ శివారులో ఉన్న వైన్స్ వద్ద మద్యం తీసుకొని మద్యం సేవించి అనుమానాస్పదంగా పడి ఉన్నాడు. అటుగా వెళుతున్న మందుబాబులు అతడిని చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న భార్య అంజవ్వ, కుమారుడు బన్నీ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తండ్రిని చూసి వెంటనే హుటాహుటిన ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు చెయ్యగా, అప్పటికే తను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి: జిల్లా అధ్యక్షులు

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 5**




రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షత వహించారు. జిల్లా మండల స్థాయి పదాధికారులతో 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం జిల్లా కార్యశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అంజన్ కుమార్ హాజరయ్యారు. కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జూన్ 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు. జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్ – 10, 11 తేదీల్లో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ ఆ తర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫెషనల్ మీట్స్ , మేధావుల సదస్సులు నిర్వహించలన్నారు. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలి గ్రామ, నగర, పంచాయతీ పరిధిలలో రచ్చబండలు నిర్వహించి జిల్లా కేంద్రాలు, నియోజక వర్గస్థాయిలో మోదీ 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలన్నారు. మై గవర్నమెంట్ ఆప్ లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయించి, ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్ధుల వివరాలు నమోదు చేయించాలన్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించలని కార్యకర్తలతో అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్, మరియు అల్లాడి రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, ఈ కార్యక్రమానికి కన్వీనర్ గరిపెల్లి ప్రభాకర్, కో కన్వీనర్ నంద్యాడపు వెంకటేష్, జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు రైతులకు బిల్లులు చెల్లించాలి

### బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వేంకటేశం



**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 5 )**

కోహెడ మండల రైతుల నుండి కొనుగోలు చేసిన పొద్దుతిరుగుడు పంట బిల్లులు వెంటనే చెల్లించాలని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం ప్రభుత్వాని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ సొసైటీ ద్వారా నెల క్రితం కొనుగోలు చేసిన పొద్దు తిరుగుడు పంట బిల్లులు నేటికీ చెల్లించలేదని ఆయన ఆరోపించారు. క్వింటాలు కు 7200/–రూ"ల ధరతో 15 రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటికి నేల పదిహేను రోజులు గడుస్తున్నా రైతులకు డబ్బులు ఇవ్వలేదని గురువారం ఒక ప్రకటనలో వెంకటేశం ఆరోపించారు. పంటను అమ్ముకొన్న ఒక్కో రైతుకు 75వేల నుండి 1.50 లక్షల వరకు డబ్బులు రావలసి ఉందని అన్నారు. రైతులు మళ్ళీ పంటలు సాగుచేసుకొని పెట్టుబడులు పెట్టే సమయం అని కావున రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులతో మాట్లాడి పొద్దుతిరుగుడు రైతుల డబ్బులు వెంటనే ఇప్పించాలని ఖమ్మం వేంకటేశం కోరారు.

## ఆపరేషన్ సింధూర్ భావోద్వేగానికి రూపం

- ఇండియన్ ఆర్మీ పవర్ ఏమిటో పాకిస్తాన్ రుచి చూసింది
- అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి




**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 5)**

ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైనదని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి పేర్కొన్నారు. అందుకే ఆపరేషన్ " సింధూర్ ఒక ఆపరేషన్ కాదని, భావోద్వేగానికి రూపం "అని, బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం లాంటిదని గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్ లో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావనను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. "సిందూర్ " అంటే భారత సాంప్రదాయంలో మహిళ భర్త బతికివున్న ప్రతీకకు నిదర్శనం లాంటిదని, అది ఆమె గౌరవానికి, భద్రతకు, భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా వ్యవహరించ బడుతుందన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువులయి , సింధూరం కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాదంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ అనే పేరు ఎంపిక చేశారని తెలిపారు. ఇది కేవలం సైనిక ప్రతీకార చర్యకే కాదు, ఒక సాంఘిక న్యాయం కోసం భారత సైన్యం చేసిన ప్రయత్నానికి గుర్తు లాంటిదన్నారు. దీనివల్ల దేశం మొత్తానికి, ముఖ్యంగా బాధిత మహిళలకు భద్రతా భరోసా ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. భారత సైన్యం బాధితులను మరచిపోకుండా వారికోసం నిలబడుతున్న తీరును చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. భారత్ – పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ముఖ్యంగా మన ఆయుధ సంపత్తి అందరినీ అబ్బురపరిచాయన్నారు. పాకిస్తాన్లో ఉన్న తీవ్రవాద స్థావరాలన్నీ కచ్చితత్వంతో నేలమట్టం చేసిన ఘనత ఇండియన్ ఆర్మీకి దక్కుతుందన్నారు. అందుకే దేశంలో అందరి నోటా "సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ " అని ఒకే మాట వినిపించిందన్నారు. అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయిందని, రష్యా ఉక్రెయిన్ పై మూడు సంవత్సరాలుగా యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందన్నారు. టర్కీ, చైనా లాంటి దేశాలు దొంగ చాటుగా పాకిస్తాన్ కు అన్ని విధాలా సహకరించినా భారత్ ఆపరేషన్ సింధూర్ తో కేవలం 25 నిమిషాల ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్లోకి తెచ్చి, కాలభేరానికి వచ్చేటట్లు చేసిందన్నారు. యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారతదేశ త్రివిధ దళాలకు అశేష పనితీరుపై సర్వత్రా అభినందనలు , విజయ నీరాజనాలు వెల్లువత్తాయ అన్నారు. సీజ్ ఫైర్ విషయంలో భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరించిందన్నారు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్నా రాజనీతి తెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచానికి మన దేశ శక్తి సామర్థ్యాలను చూపించి , మెప్పించి ఒకింత ఉలికిపాటు గురి చేయగలిగే లాజిక్ తెలిసి ఉండాలని గిరిధర్ అన్నారు. సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను మానసిక స్థితిని దిగజార్చకుండా, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలని తెలిపారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందని, మన శక్తి ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పారన్నారు. యుద్ధం ముగియలేదని ఇది తాత్కాలిక విరామమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షు లు సముద్రాల నాగేశ్వర్ రావు ఉపాధ్యక్షులు శ్రీని వాస్ రాష్ట్ర బాధ్యులు ఎల్ రాజా భాస్కర్ రెడ్డి సీఏ నిరంజనా చారి కార్యదర్శి మందల నగేష్ రెడ్డి వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ కార్యదర్శి పెద్ది విద్యా సాగర్ సత్యనారాయణ రెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.




## భూ భారతి రెవెన్యూ సదస్సు రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి

**మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):–**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం శామీర్పేట్ మండలంలోని పొన్నాల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని అన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.ప్రణవ్

**(ప్రజాతీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :5: గురువారం:**

హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో వివాహాది శు భకార్యాలకు హాజరయ్యారు ప్రణవ్..ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర ఫిషినరీ ప్రధాన కార్యదర్శి పింగళి రాకేశ్–సుమలత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోఠి, యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, అజయ్, ప్రణయ్, సాయి, రాకేష్ తోపాటు పాల్గొన్నారు..




## రైతులు భూభారతి, రెవెన్యూ. సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ వెంకటరెడ్డి....

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 5: గురువారం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వెంకటరెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో గ్రామానికి సంబంధించిన పెండింగ్లో ఉన్న (123) దరఖాస్తులు వివిధ సమస్యలపై వచ్చాయని అన్నారు రైతులు ఉపయోగించుకొని భూ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నయా తాసిల్దార్ శ్రీనివాస్ గిర్ధవార్లు సత్యనారాయణ .శంకర్. ఎం.పీ ఎస్.ఓ సర్వేయర్ ఇతర రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన భవనం కోసం శంకుస్థాపన

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 5 : గురువారం :**

ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం ధర్మారం గ్రామంలో నూతన భవనం కోసం గురువారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు నూతన సహకార సంఘ భవనం కోసం %ూ.ణ.=.ఖీ% నిధుల నుండి (20) లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది అని కమిటీ సభ్యులు అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కటంగూరు శ్రీకాంత్ రెడ్డి ,వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి , డైరెక్టర్లు పోల్నేని జగన్ రావు ,పాత %ు.=.ఎ% ప్రసాద్ ,మహేష్ భాస్కర్ , మేడిపల్లి శ్రీనివాస్, పొన్నం రమణ , పూరెల్లి భద్రయ్య , బండి స్వరూప చేనేత సహకార సంఘం చైర్మన్ పెండెం సర్వేశం ,మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు, %జ.జు.ా%. గిర్నిటి శ్రీనివాస్. సంఘం సభ్యులు, రైతులు, వివిధ పార్టీల నాయకుల తో పాటు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ డీలిమిటేషన్ ముసాయిదా అశాస్త్రీయం అసంబద్ధం

### కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 5 )**



అధికార కాంగ్రెస్, ఎంఐఎం పార్టీ కక్షపూరితంగా కుట్ర చేసి బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్లను విభజన చేశారని నగరం మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండి పడ్డారు. ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ పక్రియలో కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు బిజెపి వైపే ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. దాని కొనసాగింపుగానే 2025 లో మల్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టెబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వతా స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా మల్లీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంకా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే ఒర్వలేక తట్టుకొక కాంగ్రెస్, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్తీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో సారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ నిధులే కాకుండా బండి సంజయ్ కుమార్ గత ఐదు సంవత్సరాల కాలంలో అమృత్ పథకంలో రు 132 కోట్ల నిధులతో నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించింది కేంద్ర ప్రభుత్వం చొరవే అన్నారు. అదే విధంగా అమృత్ 2 పథకంలో విలీన గ్రామాలకు సంబంధించీ రూ 147 కోట్ల నిధులు తెచ్చి ప్రస్తుతం విలీన గ్రామాల ప్రజలకు త్రాగు అందించడానికి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ విషయాలను నగర ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నగర పాలక సంస్థకు లేకున్నా, నిధులు మంజూరు చేయకున్నా నగరం ఇంత గొప్పగా అభివృద్ధి చెందింది అంటే అది కేవలం కేంద్ర మంత్రి బండి సజయ్ కారణం అని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించే కేంద్ర మంత్రిని ఎదో విదంగా సైడ్ ట్రాక్ చేయాలని, డివిజన్లను వారికి అనుకూలంగా చేసుకొని భారతీయ జనతా పార్టని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే నగరపాలక సంస్థ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియ అశాస్తీయంగా చేశారని మండి పడ్డారు. కరీంనగర్ లో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా ప్రజలకు మెరుగైన సేవలు అంశాలన్నా మంచి సౌకర్యాలు కలగాలన్నా భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమన్నారు. ఏళ్ల తరబడి డంపు యార్డు కంపుతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురౌతున్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు సమస్య కూడ భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమౌతుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలకవర్గంలో ఏనాడు డంపు యార్డును తొలగించాలనే ఆలోచన చేయలేదని నిప్పులు చెరిగారు. గత కొద్దిరోజుల క్రీతమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డంపు యార్డును సమూలంగా ప్రక్షాలన చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్ లాల్ కట్టర్ ను తీసుకొచ్చి డంపుయార్డు శాశ్వత పరిష్కారం చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుండి డంపు యార్డు ప్రక్షాలన కోసం నిధులు రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఎంతో కాలంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ ను గొప్పగా అధునీకరించి ప్రజలకు సౌకర్యం కలిగిందంటే దానికి కారణం బండి సంజయ్, భారతీయ జనతా పార్టే కారణం. ఇవన్ని చూసి ఒర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని డివిజన్లను విభజన చేశారని తెలిపారు. శాస్త్రీయ బద్దంగా చట్టబద్ధంగా బౌండరీలను, ఓటర్లను పరిగణలోకి తీస్కోని మల్లీ డీ లిమిటేషన్ ప్రక్రియను చేయాలని డిమాండ చేశారు. డివిజన్ల విభజన విషయంలో ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటి పై భారతీయ జనతా పార్టీ జిల్లా కలెక్టర్, కమీషనర్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్శేడ్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు

## మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల భూమి, అక్రమ పట్టాకు గురైంది....

- భూ భారతి సదస్సులో దళిత కాలనీ వాసులు ఫిర్యాదు....
- ధరణి మా దళితుల బ్రతుకులు దరిద్రంగా మార్చిందని ఆవేదన....
- తిరిగి తమ భూమి తమ కాలనీ పేరు మీద పట్టా చేయాలని విజ్ఞప్తి

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :5: గురువారం:**



జమ్మికుంటమండలం,తనుగుల గ్రామం లమూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి,అక్రమ పట్టాకు గురైందని, వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని, గురువారము దళిత కాలనీ వాసులు గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత కాలనీవాసులు మాట్లాడుతూ...తమకు గ్రామ శివారులో సర్వే నెంబర్ (169/%ఖు% లో 2.31) గుంటల ఇండ్ల స్థలాల పట్టా భూమి కలదని దానిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాల సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలో అక్రమ పట్టా చేసుకున్నాడని తెలిపారు. ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాము గత మూడు సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య పేరును,భూ రికార్డుల నుంచి తొలగించి,తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయాలని కాలనీవాసులు వేడుకున్నారు.



## ఎల్లారెడ్డిపేటలో మట్టి తరలిస్తున్న లారీలు పట్టివేత

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట జూన్ 5**

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ శివారులో మట్టి తరలిస్తున్న రెండు లారీలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ తాసిల్దార్ కార్యాలయం తరలించారు. రాగట్లపల్లి గ్రామం నుంచి శివంగాలపల్లికి వెళ్లే దారికి ఓ కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతి పత్రాలు వెంట లేకుండా మట్టి తలుస్తున్నట్లు తనిఖీ లో తనిఖీలు బయటపడింది. రెండు లారీలను తాసిల్దార్ కార్యాలయం తరలించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు. సమాచారం అందుకున్న సూపర్వైజర్ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని అనుమతి పత్రాలు ఉన్నాయని,రేపు ఉదయం చూపిస్తానని రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో అన్నారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా మట్టి, ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేసి అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని తాసిల్దార్ సుజాత అన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- పురుగు మందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలి
- ప్లాస్టిక్ వినియోగిస్తే మనకు తీవ్ర అనారోగ్యం
- పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలి..
- కలెక్టర్ పమేలా సత్పతి

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ టౌన్ జూన్ 5)**



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం మానకొండూర్ మండలం లలితాపూర్ పంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని కోరారు. ఈ మేరకు అధికారులు గ్రామాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలన్నారు. పురుగుమందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి, అందరికీ మంచినీరు పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్నారు. ప్రకృతి రక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. మాప్లిన్నాంగ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మొక్కలు నాటి పరిశుభ్రత పాటిస్తున్నందుకు మేఘాలయ రాష్ట్రంలోని మాప్లిన్నాంగ్ గ్రామం ఆసియా ఖండంలోనే పరిశుభ్రమైన గ్రామంగా నిలిచిందన్నారు. మీరు కూడా ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని పరిశుభ్రత పాటిస్తూ అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం పర్యావరణ రక్షణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యునిసెఫ్ ప్రతినిధి కిషన్ స్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మొక్కలు పంపిణీ...

**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట) : జూన్: 5: గురువారం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమాహోత్సవంలో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణ రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఓ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్ , మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, పరిశు ద్య కార్మికులు, హరితహారం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## నాచారంలో 30 లక్షల వ్యయం తో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ఉప్పల్ /కాప్రా, ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

నాచారం డివిజన్లోని సాయి నగర్లో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం అయినది.

అలాగే ఇందిరానగర్ వీధి నెంబర్ 11 మరియు 12లల్లో కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి దీనికి సంబందించిన పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్లో ఇలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ాజు% కీర్తి మరియు వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ జలమండలి సిబ్బంది మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు ఇందిరానగర్ వాసులు అలాగే సాయి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## విద్యార్థులూ.. కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ టౌన్ జూన్ 5)**

ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని, విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోన్ కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా అనాధ ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేసిన దంపతులు



**వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం జూన్ 5( ప్రజా తీర్పు)**

మండలం లోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ ఆసియా వివాహ మహోత్సవ సందర్భంగా వరంగల్ శివనగర్ లో ఉన్న అనాథ ఆశ్రమం లో పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు అనాథ పిల్లల సమక్షంలో వివాహ మహోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు పిల్లలకి కేకు చాక్లెట్ బిస్కెట్లు పంపిణీ చేశారు అనంతరం అనాథ ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వివాహ మహోత్సవం సందర్భంగా పిల్లలకి సహాయంగా ఉంటుందని నిత్యవసర వస్తువులు అందజేశాము అని తెలిపారు ఈ పిల్లల మధ్యన వివాహ మహోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా, అదృష్టంగా, ఆనందంగా భావిస్తున్నామని తెలిపారు

# రాష్ట్రపతి నిలయంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-**

రాష్ట్రపతి నిలయంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు విశేషమైన ఉత్సాహంతో ముగిశాయి, 3వ రోజున 10 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 1400 మందికి పైగా విద్యార్థులను ఆకర్షించాయి, వీరిలో దివ్యాంగులు కూడా ఉన్నారు. డ్రోన్ తయారీ వంటి ఇంటరాక్టివ్, హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ల ద్వారా పర్యావరణ బాధ్యత మరియు స్థిరత్వాన్ని ప్రేరేపించడానికి మూడు రోజుల కార్యక్రమం రూపొందించబడింది. కుండలు, వ్యర్థాల నుండి సంపద, ఫాబ్రిక్ పెయింటింగ్, టెర్రకోట ఆభరణాల తయారీ మరియు ఫైర్‌లెస్ కుకింగ్, ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు సహకారం ద్వారా స్థిరత్వాన్ని అన్వేషించడానికి విద్యార్థులకు వేదికను అందిస్తున్నాయి. చివరి రోజు నిలయం ప్రాంగణంలో 200 కంటే ఎక్కువ మొక్కలు నాటడంతో తోటల పెంపకం జరిగింది, మానవతా సేవా సంస్థలు లయన్స్ క్లబ్ హైదరాబాద్, వాసవి క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, యూత్ ఫర్ సర్వీస్, ఆనంద విద్యార్థి గృహ, యంగిస్తాన్ ఫౌండేషన్, స్వయంకృషి ఫౌండేషన్, %+హా2జూ2, ాూఎదీ% ఫౌండేషన్, %చీ×జ్యూజుణ%, భవన్స్ వివేకానంద విద్యాలయ విద్యార్థులు మరియు అనుభవజ్ఞులు భారీ భాగస్వామ్యంతో ఈ ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. పర్యాటక మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృపాకర్ రావిపాటి తను అధికారులతో కలిసి ఈ ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. దేశంలో పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి పర్యాటక రంగంలో స్థిరమైన పద్ధతులు కూడా సహాయపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ కె. రజని ప్రియ, స్థిరమైన జీవనం కోసం కనీస వనరులను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు రాష్ట్రపతి నిలయంలో తీసుకుంటున్న స్థిరమైన చర్యలను కూడా వివరించారు. ఈ తోటల పెంపకం కార్యక్రమాన్ని రాష్ట్రపతి నిలయం అధికారులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అకీల్ అహ్మద్, %జూఔణ% (హార్టికల్చర్) అసిస్టెంట్ డైరెక్టర్ శేఖర్ నాయుడు, %జూఔణ% (సివిల్) జూనియర్ ఇంజనీర్ బలరామ్, %ు+హ్రా% మరియు %×ుద్రూ% అధికారులు నిర్వహించారు.



## ఇంటింట ప్రచారం చేసిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట జూన్ 05**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటా ప్రచారాన్ని గురువారం చేపట్టారు. జిల్లాలోని పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యా సంస్థ కావున చేరండి, చేర్పించండని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపన్యాసకులు రాచర్ల తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట,బండ లింగంపల్లి గ్రామాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులను కలుస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేటలో చేరి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అధ్యాపకులు విద్యార్థులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేటలో చేరితే ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత విద్య,స్కాలర్షిప్ సౌకర్యం,స్పోకెన్ ఇంగ్లీష్,అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్య బోధన ,విశాలమైన తరగతి గదులు , విశాలమైన క్రీడ మైదానం , కలవు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ మార్కులు సాధించడానికి అధ్యాపకులు స్పెషల్ క్లాసులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు,ఖ్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి ,చెరుకు భూమక్క, జాతోతు శ్రీను, అనుముల రవిచంద్ర, గజ్జల గంగాధర్, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమిలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్ )జూన్ 5:**




ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) డా. మల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) డా. మల్లేశ్వరి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ కేవలం ఒకరోజు కార్యక్రమం కాదు. ప్రతి రోజు మన జీవితంలో ఒక భాగంగా ప్రకృతిని మనం భావించాలి. చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు వంటి మార్గాల ద్వారా మన భూమిని హరిత భూమిగా మార్చాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. పర్యావరణ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా ముందడుగు వేయాలి." అని సూచించారు. మల్కాజిగిరి డివిజన్ ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శోభారాణి మాట్లాడుతూ "ప్రకృతిలో ప్రతి అంశం మన జీవనశైలికి అంతర్భాగం. చెట్లు, నీటి వనరులు, గాలి ు ఇవన్నీ మనకు ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన బహుమతులు. వాటిని సద్వినియోగం చేసుకొని, నాశనం చేయకుండా, భవిష్యత్తు తరాల కోసం కాపాడుకుందాం." అని తెలిపారు.జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ %-% జాతీయ దోమ వ్యాధుల నియంత్రణ కేంద్రం (%చీజఎదీణజ%) డా. శ్రీదేవి మాట్లాడుతూ "గాలి, నీరు, నేల అనే పంచభూతాలు మన అసలైన సంపదలు. మన ఆరోగ్యానికి పర్యావరణం అత్యంత కీలకం. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే, ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకొని ప్రకృతిని రక్షించాలి అని పేర్కొన్నారు.మొక్కలు నాటే అలవాటు ప్రతి కుటుంబంలో ఉండాలి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీం, హెల్త్ సూపర్వైజర్ ఎర్రగిన్నెల విజయ్, కార్యాలయ సిబ్బంది మరియు ప్రైవేట్ ఆరోగ్య సంస్థల ప్రతినిధుల, జిల్లా స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ ఆరోగ్య సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

## ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేసిన పోలీసులు

**నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : ఎస్సై**

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ గంభీరావుపేట జూన్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గురువారం ఫర్టిలైజర్ షాపులను ఎస్ఐ ప్రేమానంద్ తోపాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.పలు షాపులలో విత్తనాలు, ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను ఆకస్మికంగా టాస్కోర్స్ టీం తనిఖీలు చేసి షాప్ యజమానులకు మరి సూచనలు జాగ్రత్తగా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలముతో పాటు చుట్టుపక్క గ్రామాలలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు నమ్మితే శాఖ పరిరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాప్ యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని కల్తీ విత్తనాలు అమ్మవద్దని సూచించారు. తప్పనిసరిగా రికార్డ్స్ రాయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఏవో సలావుద్దీన్, ఏవో సందీప్ సిరిసిల్ల లు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంలో నాకు న్యాయం చేసి కబ్జా చేసిన భూమిని ఇప్పించాలని రైతు విన్నపం

**నర్సంపేట జూన్ 5 ప్రజా తీర్పు**

చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన రైతు కూస సుదర్శన్ కు సంబంధించిన వ్యవసాయ భూమి విషయంలో అమీనాబాద్ శివారు ఖాదర్ పేట గ్రామంలో చెన్నారావుపేట మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న 792/1/2 సర్వే నెంబర్ గల ఒక ఎకరం ప్రభుత్వ పోరంబోకు లావని పట్టా భూమి దానికి సంబంధించిన వారసులు ఎవరు?అసలు హక్కుదారులు ఎవరు? అని కూస సుదర్శన్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఒక రైతు భూమి సమస్యపై కంప్లైంట్ ఇస్తే పట్టించుకోరా,గత 15 సంవత్సరాల నుండి మా భూమి విషయంపై పట్టా కోసం పోరాడుతుంటే,అధికారులు ఇంత అలసత్వం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాదా బైనామ ధరణి తీసుకొచ్చి అక్రమార్కులు తప్పుడు కాగితాలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు సాక్షాలతో గ్రామానికి చెందిన సదర్ వ్యక్తి అప్పటి రెవెన్యూ అధికారులు అధికారాన్ని దుర్వినియోగ పరిచి నాకు తెలియకుండా ఏ సంవత్సరంలో ఏ అధికారి ఏ ఆధారాలతో అక్రమ పట్టా చేసినారు. అప్పటి స్థానిక పోలీసు అధికారులను అడ్డం పెట్టుకొని నా భూమి వద్దకు పోలీసులను గ్రామంలో ఉన్న కొంతమంది బ్రోకర్ పెద్ద మనుషులను తీసుకువచ్చి బ్లాక్మెయిల్ కుట్రలు చేసి నా భూమిని దున్నకుంట భయభ్రాంతులకు గురి చేసి అప్పటి పోలీసులు కారణాలు చెప్పకుండా మోసం చేసినారు.గ్రామంలో సదర్ వ్యక్తి కావాలని నన్ను ఆర్థికంగా నష్టపరుస్తూ నాపై తప్పుడు ప్రచారం చేస్తూ పరువునష్టం పదజాలంతో పబ్లిక్ లో నా వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేస్తున్నాడు.అక్రమ సాగు చేస్తూ సైతం రైతుబంధు లబ్ధి పొందుతున్నారు.అక్రమార్కుడు నన్ను అవహేళన చేస్తూ,పూటకో రాజకీయ పార్టీ మారుస్తూ అధికారం ఉన్న పార్టీలోకి వెళుతూ భూములను కబ్జా చేసి పక్కన ఉన్న గెట్లను మాయం చేసినారు. తప్పుడు కేసులు నాపై బనాయించి గ్రామంలో దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని ధరణి పట్టా రద్దుచేసి, భూ భారతి చట్టంలో నాకు న్యాయం చేసి లాక్కున్న భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు.






## రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

### రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ టౌన్ జూన్ 5)**

భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన భూమి దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు తెలుసుకున్నారు. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి చట్టము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గౌతమ్ నగర్ లో దశాబ్ద కాలంగా చక్రబంధంలో ఉన్న సమస్య త్వరలో విముక్తి కానుంది- ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి

### గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణం కోసం వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే పరిశీలన

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-**

గౌతమ్ నగర్ ప్రజలకు రైల్వే చక్రబంధం నుండి విముక్తి కలిగించడానికి గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ఆర్యుబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం రైల్వే, జిహెచ్ఎంసి, జలమండలి, ప్రాజెక్టు అధికారులతో కలిసి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు సమన్వయం చేసుకొని త్వరలో ఆర్యుబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి చెందుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవి ప్రకాష్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ డి ఈ సుదర్శన్, ఎలక్ట్రికల్ లైన్మెన్ రమేష్, కన్స్ట్రక్షన్ డి ఈ బాగయ్య, జలమండలి జిఎం సునీల్ కుమార్, ఏ ఈ నవీన్, జిహెచ్ఎంసి డి లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, టౌన్ ప్లానింగ్ డిపిఎస్ సంగీత, నాయకులు మేకల రామ్ యాదవ్, జెఎసి వెంకన్న పాల్గొన్నారు.




## టెన్త్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట జూన్ 05**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎన్ ఆర్ ఎస్ రెడ్డి సంక్షేమ(మాలీసు పటేండ్ల) సంఘం ఆధ్వర్యంలో రెడ్డి విద్యార్థులు 2024 - 2025 పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు, తల్లిదండ్రులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.మండల కేంద్రానికి చెందిన అధిక మార్కులు సాధించిన విద్యార్థులు నేవూరి శరణ్య రెడ్డి, నేవూరి రెడ్డి మహిత రెడ్డి,నేవూరి శ్రీ కళా రెడ్డి లను నేవూరి రెడ్డి(మాలీసు పటేండ్ల) సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు.సంఘం అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...... ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షల్లో మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు అత్యంత మార్కులు సాధించి తల్లిదండ్రుల కలలను నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరెన్నో పై చదువులు చదివి ఉద్యోగాలు సాధించి బంగారు భవిష్యత్తు బాటలో నడవాలి అన్నారు. వీరిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ఇలాగే అత్యున్నత మార్కులు సాధించి తల్లితండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నేవూరి గోపాల్ రెడ్డి,కోశాధికారి నేవూరి మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నేవూరి శ్రీనివాసరెడ్డి,కార్యదర్శి నేవూరి నవజీవన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు నేవూరి వెంకట నరసింహారెడ్డి,సలహాదారులు నేవూరి బాల్ రెడ్డి,ముత్యాల లింగారెడ్డి, సభ్యులు ముద్దం బాల్ రెడ్డి,దొంతి రామచంద్రారెడ్డి, గన్న బాల్ రెడ్డి, నేవూరి రాజు రెడ్డి, దుబ్బ పృథ్వీధర్ రెడ్డి,గుడి కందుల కిష్టారెడ్డి, నేవూరి రామేశ్వర్ రెడ్డి,మాలీసు రాజేందర్ రెడ్డి, నేవూరి గోపాల్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## మృదుడిని కిడ్నాప్ చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్టు రిమాండ్ తరలింపు

- కొడుకు పైసలు బాకీ ఉన్నందుకు తండ్రిని కిడ్నాప్ చేసిన తోటి మిత్రులు
- పరారీలో కార్ డ్రైవర్
- కిడ్నాప్ వివరాలు వెల్లడించిన ఎస్ఐ గణేష్

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ముస్తాబాద్ జూన్ 5**

ఓ వృద్ధుడిని తన కొడుకు మిత్రులు కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన జంపల్లి మల్లయ్య(72) అనే వృద్ధుడు కనిపించడం లేదని అతని భార్య మల్లమ్మ ఈనెల మూడో తారీఖున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టిన పోలీసులు సెల్ఫోన్ సిగ్నల్స్ ఆధారాలు సేకరించగా మల్లయ్య కోరుట్లలో ఉన్నట్లు గుర్తించారు. రుద్రుడుని విచారించగా తన కుమారుడు పరుశురాములు స్నేహితుడు మల్కపెట్టకు చెందిన బోయిని రాజేందర్ కు పరశురాములు 30 లక్షలు ఇవ్వాలి. ఇది మనసులో పెట్టుకున్న రాజేందర్ పరుశురాం తండ్రిని కిడ్నాప్ చేసేందుకు ఓ పన్నాగం పన్నాడు. బోయిని రాజేందర్, కలికోట రవి, సందడి కాడి సతీష్, కార్ డ్రైవర్ సంపత్ లు కలిసి ఈనెల 2వ తారీఖున మల్లయ్య ను కిడ్నాప్ చేశారు. కోరుట్లలోని రూమ్లో బంధించి ఆ వృద్ధిని చితకబాది డబ్బులు ఇవ్వాల్సిందిగా బెదిరింపులకు పాల్పడ్డారు. సెల్ఫోన్ సిగ్నల్స్ తో ఆధారంగా రాజేందర్, రవి, సతీష్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై తెలిపారు. కారు డ్రైవర్ సంపత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.




## జిల్లా పరిశ్రమల కేంద్రం ప్లాట్ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలు

**సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్**

డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (%ణజుజు%) ప్లాట్ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడంలో పెద్దపల్లి జిల్లా ఒక కీలక మైలురాయిని చేరుకుంది. జిల్లాలో మొదటిసారిగా %హ==% రాఖీ తయారీదారులు సంస్థ %ణజుజు% ప్లాట్ఫామ్ లోకి ప్రవేశించి, వివిధ ఉద్యోగ ప్రకటనలు చేసే తొలి యజమానిగా అవతరించారు. ప్రస్తుతం ఈ సంస్థ వివిధ స్థాయిలలో 50 వరకు ఉద్యోగ ఖాళీలను పోస్ట్ చేసింది. వీటి వివరాలు కొరకు ఆన్లైన్ లో %ణజుజు% పోర్టల్ లో చూడగలరని తెలియజేశారు. %ణజుజు% ప్లాట్ఫామ్ నిరుద్యోగులు మరియు సంస్థల యాజమానుల మధ్య వారధిగా, సామరస్య పూర్వకంగా వ్యవహరిస్తుంది. %ణజుజు% ని ఉపయోగించుకోవడం ద్వారా, జిల్లాలోని నిరుద్యోగులు వారి నైపుణ్యాలు మరియు ఆకాంక్షలకు తగిన, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు మరియు ప్రస్తుత వారి అవకాశాలను పెంచుకోవచ్చున్నారు. పెద్దపల్లిలోని నిరుద్యోగులు %ణజుజు% ప్లాట్ఫామ్ లో పేరు నమోదు చేసుకోవాలని మరియు ఈ అవకాశాలను పొందగలరని జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల యాజమానులు %ణజుజు%లో చేరి జిల్లా ఉపాధి వ్యవస్థకు తోడ్పాటు కాగలరని కోరారు. తద్వారా పెద్దపల్లిని ఉపాధి మరియు ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా మార్చడానికి కలిసి పని చేయాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు %ాఅశ్రీఅఅవ% లో %ణజుజు% ప్లాట్ఫాటను సందర్శించాలని పెద్దపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తెలిపారు.



## విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి

**సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్**

విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి అమర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓ ల వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని, కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ లు అందరూ కూడా వృత్యంత్ర శిక్షణ పొంది ఉన్నారని ,కావున బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రతి విద్యార్థి యొక్క బోధన సామర్థ్యాలను పెంచాలని గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ అంత్య పరీక్షలో 69% అచీవ్మెంట్ పొందడం జరిగిందని, ఈసారి విద్యార్థులు ధారాళంగా చదవడంలో అర్థం చేసుకొని రాయడంలో మరియు గణిత సామర్థ్యాలను చాలా చక్కగా చేయడంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈఓ లు ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశాలలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 85% అచీవ్మెంట్ ప్లానింగ్ చేసుకోవాలని దీనికి అన్ని విధాలుగా జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతినెల సందర్శించిన పాఠశాలలో సమీక్షలు నిర్వహించి ఎక్కడైతే సామర్థ్యాలు పెంచాలో అక్కడ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏ.ఎం.ఓ. పి.ఎం షేక్, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి భవిష్యత్తు పర్యావరణం పై ఆధారపడి ఉంది

- విరివిగా మొక్కలు నాటుదాం... ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధిద్దాం
- రైతు సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు వెల్లడి

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**

ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించి మన భవిష్యత్ తరాల వారికి బాసటగా నిలుద్దామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పులుపు నిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని తన స్వగ్రామమైన వన్నారం గ్రామములోని రహదారి వెంట మొక్కలు నాటే కార్యక్రమం లో ఉపాధి హామీ కూలీలతో కలిసి పోలాడి రామారావు పాల్గొన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడేందుకు. చెట్లు నాటడం నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గమని దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు ప్రజా సంఘాల తరపున సామాజిక బాధ్యత గా తాము కృషి చేస్తున్నట్లు రామారావు తెలిపారు. ప్రతి ఒక్కరం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందర మొక్కలు నాటాలని కోరారు. రహదారుల వెంట మొక్కలు నాటి వాటిని పరి రక్షించే బాధ్యతను స్థానిక సంస్థల అధికారులు బాధ్యతగా తీసుకోవాలని. చెట్లు నరికే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు . రహదారుల వెంట ఉన్నరైతులు తమ పంట పొలాల గడ్డి ని కాల్చి వేయడం తో రహదారుల పక్కన నాటిన చెట్లు నాశన అవుతున్నాయని, రైతులు తమ బాధ్యతగా చెట్లకు నిప్పు అంటకుండా చూడాలని ఇందుకు స్థానిక గ్రామ పంచాయతి అధికారులు పర్యవేక్షణ చేయాలని రామారావు విజ్ఞప్తి చేశారు. మన జీవితం అంటే మొక్కలు, చెట్లు, కొండలు, గుట్టలు, నదులపై ఆధారపడడమేనని, కరువు కాటకాలు, వరదలు వడగాల్పులు, అకాల వర్షాల వంటి విపత్తుల నుండి మనల్ని



మనం రక్షించుకోవాలంటే మొక్కలు పెంచడం అడవులను సంరక్షించుకోవడ%శీ% ఒక్కటే మార్గమని అన్నారు. భూమిలో ఉండే వాతావరణం తేమను వాతావరణం లోకి వదిలి మనకు చల్ల గాలులను ప్రసాదించేవి ప్రత్యక్ష దైవాలైన వృక్షాలేనని, ఎన్ని యజ్ఞాలు యాగాలు చేసినా వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఇతరములేవి ఆరోగ్యకరమైన చల్లని గాలిని ప్రసాదించలేవన్నారు . వేద కాలం నుండి మన పూర్వీకులైన తాతల వరకు ప్రకృతిని ఆరాధించి, వృక్షాలను పూజించి ఆరోగ్యంగా, ఆనందంతో జీవించిన వాళ్లేనని రామారావు గుర్తు చేశారు. వేద కాలం లో దేవతలు, మునులు, ఋషులు చెట్లను పూజించారని మనకు తెలుసని, త్రేతాయుగంలో సాక్షాత్తు అవతార పురుషులైన రామలక్ష్మణులు యుద్ధంలో మూర్ఛిల్లితే హనుమంతుడు సంజీవ కరణి తీసుకువచ్చి వారి ప్రాణం నిలబెట్టారని పురాణాలు చెబుతున్నాయన్నారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు వన మహోత్సవాలు జరిపి చెట్లను, గోవర్ధనగిరిని పూజించాడని పెద్దలు అంటున్నారాన్నారు.

పాండవులు అరణ్య వాసం నుండి అజ్ఞాతంలో కి వెళ్ళే సమయంలో తమ ఆయుధాలను జమ్మి చెట్టు పై ఉంచి పూజించి వెళ్లిన సంగతి కూడా మన పూర్వీకులు చెబుతుంటారన్నారు. కలియుగంలో కూడా వృక్షాలకు సంబంధం లేకుండా పండుగలు లేనే లేవని వేప, చింత, మామిడి, మిర్యాలు, చెరుకు లేకుండా ఉగాది పండుగ జరుపుకోమని, దసరా రోజు జమ్మి చెట్లను పూజించడం, కార్తీక పౌర్ణమి రోజు ఉసిరి చెట్టును పూజించడం, రథ సప్తమి రోజు జిల్లేడు చెట్టుకు పూజలు చేయడం, మహా శివరాత్రి రోజున నేరేడు, మారేడు ఆకులతో శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడం మనకు తెలిసిందేనన్నారు. అన్ని పూలు కలిపితే బతుకమ్మ పండుగని , అన్ని చెట్ల ఆకులు కలిపితే గణేష్ ఉత్సవాలని, ఇక నిత్యం తులసి చెట్టుకు పూజ చేయడం, రావి చెట్టుకు ప్రదక్షిణలు చేయడం మనందరికీ తెలిసిందేనన్నారు. కొబ్బరి ఆకులతో మండపాలు ,మామిడి ఆకుల తోరణాలు, అరటి ఆకులతో భోజనాలు ,బాదం ఆకుల్లో ఫలహారాలు ,మోదుగు ఆకులతో విస్తర్లు ,తమలపాకుతో తాంబూలాలలు ఇచ్చుకోవడం మన సంప్రదాయంగా ఉందన్నారు అందుకే మనం అడవులను అడవి తల్లి అని వన దేవత అని కీర్తిస్తున్నామన్నారు, పూర్వీకులు ఒక చెట్టు నరకాల్సి వస్తే నాలుగు మొక్కలు నాటాలనే నియమాన్ని పాటించే వారని కాని మనం మరిచిపోయామన్నారు . మన పూర్వీకుల సంప్రదాయం ప్రకారం మానవాలికి మేలు చేసే నాలుగు మొక్కలు నాటి నలుగురితో నాలుగు మొక్కలు నాటాలని, ఆ నలుగురిని కూడా అలాగే చేయాలని చెప్పాలని చెట్లు నాటే కార్యక్రమాన్ని మన స్వచ్ఛంద సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరం తీసుకోవాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల తరపున రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా ఆయా ప్రాంతాలలో సామాజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రామారావు తెలిపారు.

## బహుమతులు ప్రధానం చేసిన ప్రజాప్రతినిధులు

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, ఎల్లారెడ్డిపేట జూన్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి మామిండ్ల సత్యనారాయణ స్మారకార్థం తన కుమారుడు అయినటువంటి మామిండ్ల సాయి భాను తన తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంటు గత నెలలో నిర్వహించారు. గురువారం ఫైనల్ మ్యాచ్ భాగంగా రాచర్ల తిమ్మాపూర్,రంగంపేటకు జరిగిన క్రికెట్ మ్యాచ్ లో విన్నర్ గా రాచర్ల తిమ్మాపూర్ గ్రామం క్రికెట్ టీం గెలుపు పొందగా రన్నరప్ గా రంగంపేట టీం నిలిచింది.ఈ యొక్క టోర్నమెంట్కు ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డిపేట మండల మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందినటువంటి రాచర్ల తిమ్మాపూర్ టీంకు రన్న రన్నర్అప్ గా నిలిచారు. రంగంపేట టీంకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంటు కార్యక్రమాన్ని నిర్వహించిన టోర్నమెంట్ ఆర్గనైజర్ లను జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు అభినందించారు.ఈ



క్రికెట్ టోర్నీ బహుమతుల కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట మండలం సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి,ఎల్లారెడ్డిపేట మండల ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,బొప్పాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరద సతీష్ కుమార్, గడ్డి సురేష్, అల్లే శంకర్, నమిలకొండ సతీష్ లు ఈ క్రికెట్ టోర్నీ బహుమతుల కార్యక్రమంలో యొక్క కార్యక్రమంలో పాల్గొనారు.

## నర్సంపేట 16 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**నర్సంపేట డివిజన్ జూన్ 5 (ప్రజా తీర్పు)**

ఇందిరమ్మ పాలనలో పేద ప్రజలకు అండగా, రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బాణాల ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఓబీసీసీఎల్ ఓర్సు తిరుపతి,కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్ సమక్షం లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి గిరి ,తల్లపెల్లి శ్రీనివాసు, కొయ్యాడి కిరణ్,రామగిరి వీరేందర్,కేతవాతుల నాగేశ్వరరావు,16 వ వార్డ్ కాంగ్రెస్ కార్యకర్తలు బరిగేల సురేష్, పోగుల ప్రవీణ్, అనపర్తి సతీష్, మడికొండ రంజిత్, రసమల్ల మహేందర్,సానపెల్లి మధు,పోగుల రాకేష్,గడ్డం ప్రవీణ్ పాల్గొన్నారు.

## అమెరికా హిందూ దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ట

**ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు**

**( ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి )**

రాయపోలు సుబ్బారావు రచించిన “ ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరానీతల్లి భూమి భారతిని అనే దేశభక్తి గీతానికి జీవం పోస్తూ ఖండాంతరాలు దాటి సప్త సముద్రాల అవతల స్థిరపడిన ప్రవాస భారతీయులు మనదేశ భాషలు స%శీ%స్కృతి కళలు పండుగలు సంప్రదాయ ఆచార వ్యవహారాలను తరతరాలుగా కొనసాగిస్తూ భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడిస్తూ కాపాడుతున్నారు. ఈ క్రమంలోనే ఏ దేశంలో స్థిరపడినా మన భారతీయులు ఆయా దేశాల్లో భిన్నత్వంలో ఏకత్వం అన్నట్టుగా కలిసిమెలిసిఉండి మన దేశ భాషలు ప్రాంతాలతో సంబంధం లేకుండా అందరూ ఐక్యమత్యంగా భారతీయ సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయా దేశాల్లో స్థిరపడిన ప్రవాస భారతీయులు సనాతన సంప్రదాయానికి వేదికలుగా ఆధ్యాత్మిక సాంస్కృతిక భక్తి కేంద్రాలుగా హిందూ దేవాలయాలు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో హిందువుల ఐక్యతను చాటి చెప్పడ%శీ% భారత సాంస్కృతి సనాతన ధర్మాలను కొనసాగించడం హిందూ పండుగలు, సాంస్కృతిక వారసత్వాన్ని ముందుతరాలకు అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ పరంపరలో ఆవిర్భవించినదే అమెరికా లోని గ్రేటర్ ఫోర్ట్ వర్త్ హిందూ దేవాలయం. హిందువుల ఆధ్యాత్మిక భక్తి భావాలకు నిలయంగా విలసిల్లుతోంది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం ఫోర్ట్ వర్త్ లో సరిగ్గా దశాబ్దం క్రితం ఆవిర్భవించిన హిందూ దేవాలయం పదకొండవ వార్షికోత్సవంతో పాటు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. సువిశాలమైన 22 ఎకరాల స్థలంలో 2014లో నిర్మించబడిన ఆలయంలో ఏడు కొండల వెంకటరమణుడు, మహాశివుని ఆలయాలు ప్రధానంగా ఉన్న కోవెలలోకి ప్రవేశించగానే ఎడమచేతి వైపు మొదట విగ్న వినాయకుడు, శ్రీవల్లి దేవయాని సమేత శ్రీసుబ్రమణ్య స్వామి దుర్గా మాత మందిరాలు ఉంటాయి. ఇదే క్రమంలో కుడివైపు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ సీతారామలక్ష్మణ సమేత హనుమాన్ మందిరం ఆతరువాత శ్రీరాధ కృష్ణుల కోవెల ఉంది. అలాగే ప్రమేశ్వరుని ఆలయం ముందు నందీశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరుని ఆలయం ఎదురుగా శ్రీ గరుడాల్ వారు కొలువైనారు. ఆలయాల ముందు ఉన్న విశాలమైన మండంలో ఆశీనులైతే అష్ట ఆలయాలలో జరిగే



పూజాది కార్యక్రమాలను కనులారా వీక్షించవచ్చు. అనుభవగ్యులైన ముగ్గురు అర్చక స్వాముల చేత ఆగమ శాస్త్రానుసారం నిత్యం నైవేద్యం, అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఆలయ నిర్మాణానికి పూర్వ%శీ% అద్దె భవనంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మందిరం నాలుగేళ్లపాటు పూజాది కైంకర్యాలు అందుకున్న స్వామి సరిగ్గా 11 ఏళ్ల క్రితం నూతన మందిరంలో కొలువైనారు. నాటి నుండి నేటి వరకు ఆలయ అభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆలయాన్ని ఆగమ శాస్త్రోక్తంగా గోపురాలు,శిఖరాలతో తీర్చిదిద్దేందుకు తమిళనాడుకు చెందిన శిల్పులు పనిచేస్తున్నారు. అష్ట ఆలయాల్లో విడతల వారీగా జరుగుతున్న ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా చివరగా శ్రీవల్లి దేవాయాని సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి , శ్రీ నవగ్రహ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం నుండి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మేరకు ఆలయ కమిటీ, అర్చక స్వాములు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీ కృష్ణమాచార్య నేతృత్వంలో హేమంత్ ఆచార్య రాహుల్ ద్రువాచార్యల ఆధ్వర్యంలో శుక్ర శని ఆదివారాలు బ్రహ్మోత్సవాలతో పాటు ప్రతిష్టాపన కార్యక్రమాలు జరగనున్నవి.ఆలయ వ్యవస్థాపక కమిటీ సభ్యులు లక్ష్మీ వెంకటేశ్వరరావు నంబూరు, వినయ మురళీ వెన్నం, సుభాషిని సుబ్రమణ్యం బోయారెడ్డి , బాసూ బండారి అరవింద్ నీలా నానా, విజయ్ రీటా కలేరియా, రమ్నా రజనీ జానీ , పుష్పా గిరిధర్ ముండ్లూరి, భాస్కర్ పబ్బాతో పాటు కిరీటి పటేల్, ఉదయ్ దేశాయ్ కార్యక్రమ నిర్వహ కమిటీ సభ్యులు పూర్ణిమ బెన్ పటేల్, సురేంద్రబాబు బిక్కి, త్రినాధ్ రావు, విమల రవీంద్రన్, రాధాకృష్ణ, దాసు తదితరులు కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నారు. ఆలయంలో వేడుకలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అన్ని హంగులతో కూడిన వంటశాల, కళ్యాణ మంటపము, విశాలమైన పార్కింగ్, ఆట స్థల%శీ% భక్తులకు అందుబాటులో ఉన్నది.అలాగే ఆలయ కమిటీ నేతృత్వంలో కేవలం ధార్మిక కార్యక్రమాలే కాకుండా సేవా కార్యక్రమాలలో భాగంగా వివిధ జబ్బులపై ప్రముఖ వైద్యని పుణులతో అవగాహన కార్యక్రమాలు, ప్రముఖ సాధువులు సంతులతో ప్రవచనాలు, పిల్లలకు శాస్త్రీయ సంగీత నృత్య కార్యక్రమాలు, భారతీయ సంస్కృతి భాషలపై అవగాహన శిక్షణా కార్యక్రమాలు ఈ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది.

### కార్యక్రమ వివరాలు

శుక్రవారం 6వ తేదీ ఉదయం 9:00 గంటలకు గో పూజ 9:30 స్వస్తివచనం గణపతిపూజ పుణ్యాహవచనం పంచగవ్య ప్రశహన రాక్షభంధన్ రిత్విగ్వరణం మ్రీతిసంగ్రహనం 11 గంటలకు వాస్తు హోమం వాస్తు పర్యగీకరణం మంగళశాసనం తీర్థ ప్రసాద గోష్టి జరుగుతాయి. అలాగే సాయంత్రం 5:00 గంటలకు ఉత్సవ మూర్తి ఆరాధన, 5:30 గంటలకు యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ పూజ అంకురార్పణ, కళశస్థాపన 6:45 గంటలకు ఆరని మథనం అగ్ని ప్రతిష్ట 7 గంటలకు స్వామి చిదానందజీ ప్రవచనం, ధాన్యాది వాసం, ఫలాదివాసం మంగళశాసనం, తీర్థ ప్రసాద వితరణ జరుగుతుంది. 7వ తేదీ శనివారం ఉదయం 9:00 గంటలకు ప్రాథ: కాల ఆరాధనా మూల మంత్ర హోమం, సర్వదీవతా హోమం 10 : 40 గంటలకు స్వామీ చిదానందజీ ప్రవచనం , 108 కళశాల స్థాపన కర్మాంగస్నపనం, పంచగవ్య పంచామృత, జాలాది వాసం, హారతి మంత్ర పుష్పం ప్రసాద వితరణ ఉంటుంది. అలాగే సాయంత్రం అధిడదేవత ప్రత్యది దేవతా సహితం నవగ్రహ హోమం మంత్రాపుష్పం ప్రసాద్ వితరణ తదితర కార్యక్రమాలు జరుగుతాయి. ఇక 8వ తేదీ ఆదివారం ఉదయం 8:30 గంటలకు నిత్య హోమం, మూర్తి హోమం, మహాపూర్ణహుతి, స్వామీ చిదన%శీ%దజీ ప్రవచనం, సంస్కృతిక కార్యక్రమాలు ప్రథమ ఆరాధన, అర్చన ఆరాతి మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుంది.



## నేర నిరూపణ లో సిసి కెమెరాలు కీలకంగా పనిచేస్తాయి

- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్
- ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి ఈ వెంకటేష్ జూన్ 5**

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లో గల కాల్ టెక్స్ ఏరియా లో సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా కాలనీ వాసులు, వ్యాపార సంస్థల యాజమాన్యం సహకారంతో 14 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు. ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ.సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చుని , సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు.

మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన స్థానిక ప్రజాప్రతినిధులను, కాలనీ వాసులను ఏసిపి,సిఐ అఫ్జలుద్దీన్, స్థానిక ఎస్సై తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు,అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దీన్, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది మరియు కాల్ టెక్స్ ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

## ఫైనల్‌కు సబలెంక
## సెమీస్‌లో స్వియాటెక్ జోరుకు బ్రేక్

ఆధునిక టెన్నిస్‌లో మహిళల సింగిల్స్ మహారాణులుగా వెలుగొందుతున్న టాప్ సీడ్స్ అరీనా సబలెంక, ఇగా స్వియాటెక్ (పోలండ్) మధ్య సమరంలో బెలారస్ భామదే పైచేయి అయింది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వియాటెక్ వరుస విజయాల జోరుకు బ్రేకులేస్తూ సబలెంక ఈ టోర్నీలో తొలిసారి ఫైనల్ చేరింది. మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఒకటో సీడ్ సబలెంక.. 7-6 (7/1), 4-6, 6-0తో ఐదో సీడ్ స్వియాటెక్‌పై విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫిలిప్పీ చార్టర్ వేదికగా సుమారు రెండు గంటల 20 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో సబలెంక జోరు ముందు స్వియాటెక్ తేలిపోయింది. ఆరంభ సెట్‌లో 4-1తో వెనుకబడ్డ స్వియాటెక్ ఆ తర్వాత పుంజుకుని 6-7 స్కోరు చేయడంతో టైబ్రేక్ అవసరమైంది.

# గనులలో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 5**




మంచిర్యాల జిల్లా కాసిపేట గనిలో ఈరోజు గనులలో రక్షణ చర్యలలో భాగంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుని ప్రమాదాలను నివారించాలని బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ అన్నారు. గత 15 సంవత్సరాలు ప్రమాదాలపై అధ్యయనం చేస్తే ఎక్కడోచోట జూన్ మాసంలో ప్రమాదాలు జరిగినాయి. ప్రతి యేడు జూన్ లో ప్రమాదాలు జారితే ముందుగానే పసిగట్టి వాటిని నివారించాలని అన్నారు. అనంతరం ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి నుంచి రక్షణ తో రావాలని మోటర్ సైకిల్,కారులో వచ్చే వారు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి రావాలని అన్నారు.కె కె గ్రూపు ఏజెంట్ రాంబాబు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా మానిటర్,ఇంప్లిమెంటర్ ప్రణాళిక బద్ధంగా సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(%ంశీజూ%) ప్రకారం చేస్తే నివారణ సులభతరం అవుతుందన్నారు.గుర్తింపు సంగజం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన అలవాట్లు ఉన్నప్పుడే క్రమ పద్ధతిలో పనులు చేసుకుంటూ వెళ తామని ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలి అన్నారు.తొందరపాటు చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆలోచించి చేస్తే నివారించడం సులభమౌతుందని అన్నారు. మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ కాసిపేట గని లో గతం కంటే ఇప్పుడు ప్రమాదాలు తగ్గాయని సూపర్వైసర్స్ పర్యవేక్షణ లో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మినారాయణ, రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి జీషాన్,అండర్ మేనేకర్ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యవరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 5**



ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యతలు, దెబ్బతిం టున్నాయని ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షిం చాలని అందులో భాగంగా జూన్ 5 పర్యవరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, మొక్కలు ఎక్కువగా పెట్టడం వల్ల మనం భవిష్యత్ తరాలకు మార్గం వేసిన వారుగా ఉంటామని బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ అన్నారు. ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆక్సిజన్ ను మనం కొనుక్కుంటున్నాము రానున్న రోజుల్లో పరిస్థితులు అంచనవేయడం సాధ్యం కాదని అన్నారు ప్రతి రోజు మన జీవితం ప్లాస్టిక్ తోనే జీవన సాగిస్తున్నమని వాటికి ముగింపు ఇవ్వాలని అన్నారు. కె కె గ్రూపు ఏజెంట్ రాంబాబు గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు రసాయనాలతో ఉంటాయి కాబట్టి భూమిలో కలసిపోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని భూమి సమతుల్యతలు దెబ్బతింటున్నాయని అన్నారు.. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ గాలి,నీరు,భూమి కలుషితం చేస్తూ జీవరాసులను కనుమరుగుచేస్తున్నాము. పరిశ్రమ వల్ల వేడి,కాలుష్యం, కలుషిత వ్యర్థాల వల్ల మనుషులు కొత్తకొత్త వ్యాధుల బారిన పడుతున్నారు. మనం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణ వాయువుతో పాటు ఫలాలను,కలపను అందిస్తుందని మన గనిలో అప్పుడు మొక్కలు పెట్టడం వల్ల ఎంతో అహ్లాదాన్ని ఇస్తున్నామని మేనేజర్ భూశంకరయ్య గారు అన్నారు అనంతరం పర్తవరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం,గని ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. కాసిపేట గనిలో పర్యావరణన్ని కాపాడుతున్న ఉద్యోగుల కు ప్రోత్సహక బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ మీనుగు,లక్ష్మినారాయణ,గ్రూప్ ఇంజనీర్ రాం ప్రసాద్, రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి జీషాన్,అండర్ మేనేకర్ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుమ్రాను భర్తీ చేయడం కష్టం
## మనకు నాణ్యమైన బౌలింగ్ ఉంది

టీమ్ఇండియా స్పీడ్‌స్టర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం కష్టమని చీఫ్ కోచ్ గౌతం గంభీర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం బయల్దేరి వెళ్లనున్న నేపథ్యంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త కెప్టెన్ శుభమన్ గిల్‌తో కలిసి గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌తో పాటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాటపై గంభీర్ తనదైన శైలిలో స్పందించాడు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న బుమ్రా ఐదు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా లేదా అన్నదానిపై గంభీర్ స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాడు. ఈనెల 20 నుంచి లీడ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు పోరు జరుగనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ మాట్లాడుతూ ' టెస్టు సిరీస్‌లో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడేదానిపై ఒకింత అస్పష్టత నెలకొన్నది. ఐదు మ్యాచ్‌ల్లో ఏ మూడు మ్యాచ్‌లు ఆడుతాడనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. బుమ్రా లాంటి కీలక బౌలర్‌ను భర్తీ చేయడం చాలా కష్టం. కానీ మన పేస్ దళం బలంగా ఉంది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు కూడా ఇదే విషయాన్ని నేను స్పష్టం చేశాను. ఎవరైనా గాయపడి జట్టుకు దూరమైతే వారి స్థానాలను భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లకు మంచి అవకాశం.



# పుత్తడి బొమ్మలా మెరిసిన ముద్దుగుమ్మ రీతూ వర్మ..

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.



# హాలీవుడ్ పిలుస్తోందంటున్న దిశా పటానీ..

బాలీవుడ్ బ్యూటీ దిశా పాట్ని ఈ మధ్య ఏం అనుకుంటే అది జరుగుతోంది. సౌత్, నార్త్ కంప్లీట్ అయిందంటూ ఇప్పుడు సరిహద్దులు చెరిపేసి హాలీవుడ్‌ని ఎయిమ్ చేస్తున్నారు. మరి మన సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టేస్తారా? అక్కడే సెటిల్ అవుతారా? బాలీవుడ్ బ్యూటీ దిశా పాట్ని ఈ మధ్య ఏం అనుకుంటే అది జరుగుతోంది. సౌత్, నార్త్ కంప్లీట్ అయిందంటూ ఇప్పుడు సరిహద్దులు చెరిపేసి హాలీవుడ్‌ని ఎయిమ్ చేస్తున్నారు. మరి మన సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టేస్తారా? అక్కడే సెటిల్ అవుతారా? కల్కి సినిమాలో హీరో భైరవ. అతని లవ్ ఇంట్రస్ట్ రాక్సీ. ఈ రోల్ చేసింది దిశా పాట్ని. కథ పరంగా పెద్దగా ఇంపార్టెన్స్ లేదు. కొన్ని సీన్లు, ఓ సాంగ్‌కి మాత్రమే పరిమితమయ్యారు దిశా. అయినా సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో దిశతో డార్లింగ్ ఆడిపాడిన సాంగ్‌కి మంచి క్రేజ్ వచ్చింది. నెక్ట్స్ పార్ట్ 2లో వీరిద్దరి స్క్రీన్ ప్రెజెన్స్ ఇంకొంచెం ఎక్కువే ఉండొచ్చనే మాటలూ వినిపిస్తున్నాయి.కల్కి తర్వాత కంగువ మీద కూడా బిగ్ హోప్స్ పెట్టుకున్నారు దిశ. కానీ సూర్యతో నటించిన కంగువ ఈ అమ్మణికి కలిసి రాలేదు. సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. కంగువ అనుకున్నంత సక్సెస్ అయి ఉంటే తప్పకుండా సీక్వెల్ ఉండేది. సౌత్‌లో దిశకు మరో ప్రాజెక్ట్ ఉండేది. కల్కి సీక్వెల్ స్టార్ట్ అయ్యేవరకు బాలీవుడ్ ప్రాజెక్టులతో బిజీ కావాలన్నది దిశ ప్లాన్. బాలీవుడ్ బ్యూటీ దిశా పాట్నీ హాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. ది యూజువల్ సస్పెక్ట్, హౌస్ ఆఫ్ కార్డ్స్ లాంటి సినిమాలతో ప్రూవ్ చేసుకున్న ఆస్కార్ విన్నర్ కెవిన్ స్పేసీ నెక్ట్స్ మూవీ లో కీలక పాత్రలో నటించబోతున్నారు దిశా. హోలీ గార్డ్స్ పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం 20 ఏళ్ల తరువాత మెగా ఫోన్ పడుతున్నారు కెవిన్.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020